ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 01.12.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భువనేశ్వర్ లో జరిగిన అఖిల భారత పోలీసు డైరెక్టర్ జనరల్ ,ఇన్స్పెక్టర్ జనరల్ ల సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల భద్రతకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు.
2. త్వరలో ఢిల్లీ శాసనసభకు జరిగే ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోదని డిల్లీ మాజీ ముఖ్యమంత్రి ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ వెల్లడించారు.
3. హెచ్ఐవి ఎయిడ్స్ రోగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నద్దా ప్రజలకు పిలుపునిచ్చారు.
4. ఫెంగల్ తుఫాను గత రాత్రి పుదుచ్చేరి సమీపంలో తీరాన్ని దాటినప్పటికి అల్పపీడన ప్రబావం వల్ల రానున్న 12 గంటల్లో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి దక్షిణ ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది.

-----------------------

**REV. PM - BHUBANESWAR**

భువనేశ్వర్ లో జరిగిన అఖిల భారత పోలీసు డైరెక్టర్ జనరల్ ,ఇన్స్పెక్టర్ జనరల్ ల సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల్లో  భద్రత కు సంభందించిన  అంశాలపై చర్చించారు .  ముఖ్యంగా సైబర్ క్రైమ్, తీర ప్రాంత భద్రత,  మావోయిస్టుల చొరబాట్లు వంటి అంశాలపై చర్చలు జరుగాయి. ఈ సదస్సులో కేంద్ర హోం మంత్రి అమిత్ షా కేంద్ర హోమ్ శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోబల్ పాల్గొన్నారు. సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాలైనా కృత్రిమ మేధస్సు,డ్రోన్లు, ఉగ్రవాద వ్యతిరేక చర్యలు వంటి అంశాలపై ఈ ఏడాది అనుసరించాల్సిన వ్యూహాత్మక విధానాల పై సీనియర్ పోలీసు అధికారులతోనూ భద్రతా సంస్థల ఉన్నత అధికారులతోనూ చర్చలు జరిగేలా ఈ సదస్సు నిర్వహించారు.  మౌలిక వసతులు, విధి నిర్వహణలో పోలీసులకు ఎదురవుతున్న సమస్యల గురించి కూడా చర్చించారు. ఈరోజు ముఖ్యంగా నార్కోటిక్ సంబంధించి చర్చలు జరిగాయి. నిన్న వామపక్ష అతివాదం పై చర్చ జరిగింది.

ప్రదానమంత్రి నరేంద్ర మోదీ ఒడిశాలో మూడు రోజుల పర్యటన ముగించుకుని ఈ సాయంత్రం న్యూఢిల్లీకి చేరుకున్నారు. భువనేశ్వర్ లోని బీజు పట్నాయాక్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఒడిశా గవర్నర్ రఘుబార్ దాస్, ముఖ్యమంత్రి మోహన్ చరన్ మార్ఝి ఇతర ప్రతినిధులు ప్రదానమంత్రికి విడ్కోలు పలికారు.

**NSD**

------------------------------------

**VICE PREZ**

దేశం కోసం పోరాడిన  నాయకులను భారత చరిత్ర పుస్తకాలు విస్మరించాయని ఉపరాష్ట్రపతి జగదీష్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన రాజా మహేంద్ర ప్రతాప్

138వ జయంతి ఉత్సవం లో ఉపరాష్ట్రపతి ప్రసంగించారు.రాజా మహేంద్ర ప్రతాప్ సింగ్ వంటి గుర్తింపు నోచుకోని స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల పైనే భారత స్వాతంత్ర్య పోరాటం కొనసాగిందని అన్నారు. రాజా మహేంద్ర ప్రతాప్ దౌత్యవేత్తగా, రాజనీతిజ్ఞుడుగా ,దర్శనికుడిగా జాతీయ వాదిగా సేవలందించారని కొనియాడారు. చరిత్ర రచన కారులు కొద్దిమంది.దేశ నాయకుల ను విస్మరించడం పట్ల ఉపరాష్ట్రపతి ఆందోళన వ్యక్తం చేశారు.

**NSD**

---------------------------------

**FUR REV. KEJRIWAL-ELECTION AND BALYAN**

త్వరలో ఢిల్లీ శాసనసభకు జరిగే ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోదని డిల్లీ మాజీ ముఖ్యమంత్రి ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ వెల్లడించారు. అంతకుముందు రానున్న శాసనసభ ఎన్నికలకు గాను ఆమ్ ఆద్మీ పార్టీ 11 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో కేజ్రీవాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ రాజధాని ప్రాంతంలో శాంతి భద్రతల పరిస్థితులపై అరవింద్ కేజ్రీవాల్ పలు ప్రశ్నలు లేవనెత్తారు. మాఫియా నాయకుడు కపిల్ సాంగ్ వాన్ నుంచి తమ పార్టీ ఎమ్మెల్యే నరేష్ బాల్యాన్ కు నుంచి అనేక వెదింపు ఫోన్ కాల్స్ వచ్చాయని దీనిపై నరేష్ బాల్యాన్ ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికి మాఫియా నేతపై చర్యలు తీసుకోకుండా తమ ఎమ్మెల్యేను అరెస్టు చేశారని. ఎమ్మెల్యే నరేష్ బాల్యాన్ ను బాధితుడు గా చూడాలని అన్నారు.

**NSD**

---------------------------------

**DELHI BJP- KEJRIWAL**

డబ్బుల వసూళ్లకు సంబంధించిన కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే నరేష్ బలియన్ మాఫియా నాయకుడు.కపిల్ సాంగ్ వన్ అలియాస్ నందు తో జరిపిన సంభాషణలపై రేపు ఢిల్లీ పోలీస్ కమిషనర్ను కలిసి ఈ కేసును నిశితంగా దర్యాప్తు చేయాలని కోరుతానని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు సచ్ దేవా అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో సచ్ దేవా మాట్లాడుతూ, ఇందుకు సంబంధించి ఒక విజ్ఞాపన పత్రాన్ని కూడా అందజేస్తానని చెప్పారు. డిమాండ్ల కోసం ఉద్యమిస్తున్న 10 వెల మంది బస్సు మార్శల్స్ ను విధుల నుంచి తొలగించిన ఈ ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వము ఇప్పటివరకు వారి గురించి పట్టించుకోవడంలేదని అన్నారు. దీపావళి లోపు ఢిల్లీలోని ప్రత రహదారిని మరమ్మతులు చేసి కొత్త రహదారులను వేస్తామని చెప్పినప్పటికీ ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.

**NSD**

-------------------------

**DELHI BJP PADYATRA**

త్వరలో ఢిల్లీ శాసనసభకు ఎన్నికలు జరుగనున్న నేపథ్యం లో ఈనెల 8వ తేదీ నుండి బిజెపి పాదయాత్రను నిర్వహించనుందని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్ దేవా తెలిపారు .ఢిల్లీలోని ఏడు పార్లమెంటు స్థానాల పరిధిలో ఈ పాదయాత్ర ఒకేసారి ఆరంభమవుతుందని ప్రతిరోజు ఒక శాసనసభ స నియోజకవర్గంలో పర్యటనలు జరిగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ ప్రభుత్వ వైఫల్యాలను బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు తెలియజేస్తారని అన్నారు. ఈ యాత్ర ఈనెల 20వ తేదీ వరకు కొనసాగే అవకాశం ఉంది. అంతకుముందు న్యూఢిల్లీలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సమావేశమైన బిజెపి నాయకులు

రానున్న శాసనసభ ఎన్నికలకు అనుసరించాల్సిన వ్యూహాలు, చేపట్టవలసిన ప్రచార కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం.

**NSD**

-----------------------

**MP- NADDA**

హెచ్ఐవి ఎయిడ్స్ రోగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నద్దా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ వ్యాధి సోకిన వారి మానవ హక్కులను కాపాడాలని కోరారు. మధ్యప్రదేశ్ ఇండోర్లో ఈరోజు జరిగిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి సోకిన వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపకుండా కేంద్ర ప్రభుత్వము హెచ్ఐవి ప్రొటెక్షన్ యాక్ట్ 2015 ప్రకారము చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పరీక్షించు పైద్యం అందించు విధానం కింద దేశంలో ఎయిడ్స్ మరణాలు 79 శాతానికి తగ్గాయని అలాగే కొత్తగా నమోదయ్యె కేసులు 44 శాతంనికి తగ్గాయని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి కి తక్కువ ఖర్చు తో అత్యుత్తమ చికిత్స అందించేందుకు భారత్ విజయం సాధించిందని తెలిపారు. వ్యాధిగ్రస్తుల్లో 95 శాతం మందిని గుర్తించి వారికి చికిత్స అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు 2030 నాటికి భారత్ ను ఎయిడ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ వ్యాధికి భయపడాలి తప్ప రోగిని చూసి భయపడకూడదని ఆయన సూచించారు.

**NSD**

-----------------------

## DELHI POLLUTION

దేశ రాజధాని ప్రాంతం ఢిల్లీలో వాయు క్షీణత కొనసాగుతుంది. ఈ మధ్యాహ్నం ఒంటిగంట వరకు సగటు వాయు నాణ్యత - ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 251 గా ఉంది. డిల్లీ లోని కొన్ని ప్రాంతాల్లో వాయునాణ్యత 300 దాటిందని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ఢిల్లీలోని షాదీపూర్ స్టేషన్ లో 344 ఆనంద విహార్ లో 322 వివేక్ విహార్ లో 317 సిరి ఫోట్ లో 309 వజీర్పూర్ లో 308 సోనియా విహార్ లో 308 రోహిణి లో 305 పంజాబ్ బాగ్ లో 303 గా ఎ క్యు ఐ నమోదయింది. రానున్న రెండు రోజుల్లో దేశ రాజధాని ప్రాంత డిల్లీ పరిసర ప్రాంతాల్లో రాత్రి పొద్దున పూట పొగ మంచు కమ్ముకునే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

--------------------------

## EVE PUDUCHERRY- CYCLONE

ఫెంగల్ తుఫాను గత రాత్రి పుదుచ్చేరి సమీపంలో తీరాన్ని దాటినప్పటికి అల్పపీడన ప్రబావం వల్ల రానున్న 12 గంటల్లో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి దక్షిణ ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఫెంగల్ తుఫాను కారణంగా పుదుచ్చేరి, పరిసర ప్రాంతాల్లో గత 30 ఏళ్లుగా ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో వర్షపాతం కురవడంతో జనజీవనం స్తంభించిపోయింది.. నిన్నటి నుండి ఈ రోజు ఉదయం వరకు పుదుచ్చేరిలో 48.37 సెం.మీ వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ తెలిపింది. ఇది గత మూడు దశాబ్దాలలో 24 గంటల్లో కురిసిన అత్యధిక

వర్షపాతంగా నమోదైంది. ఈ మధ్యాహ్నం వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ, చిరు జల్లులు, మోస్తరు గాలులు వల్ల పనరావాస చర్యలకు ఆటంకంగా మారింది. రానున్న 12 గంటల్లో ఈ అల్పపీడనం బలహీనపడి, నెమ్మదిగా పశ్చిమ తమిళనాడు దిశగా కదులుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

--------------------

**MAHA-EK BHARAT SHRESHTHA BHARAT**

'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమంలో భాగంగా, మహారాష్ట్ర గవర్నర్ C. P. రాధాకృష్ణన్ అధ్యక్షతన నాగాలాండ్, అస్సాం రాష్ట్ర అవతరణ దినోత్సవాల ఉమ్మడి వేడుకలు ఈరోజు ముంబైలోని రాజ్ భవన్‌లో జరిగాయి. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నాగాలాండ్, అస్సాం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్ రాధాకృష్ణన్, రెండు రాష్ట్రాలు ఏర్పడినప్పటి నుండి విద్య, ఉపాధి, పర్యాటక రంగాలలో అద్భుతమైన పురోగతిని సాధించాయని వ్యాఖ్యానించారు. నాగాలాండ్, అస్సాం అసమానమైన ప్రకృతి అందాలు వనరులతో తులతూగుతున్నాయని, వాటి పురోగతి యావత్ జాతికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.

**NSD**

-----------------------

**FUR REV EVE BADMINTON**

లక్నోలో ఈ రోజు జరిగిన సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ టోర్నమెంట్‌లో భారత షట్లర్లు పివి సింధు, లక్ష్య సేన్ సింగిల్స్ ఛాంపియన్‌లుగా నిలిచారు. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత సింధు మహిళల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది, ఈ

రోజు జరిగిన ఫైనల్‌లో చైనాకు చెందిన వు లుయోా యుపై 21-14, 21-16 తేడాతో విజయం సాధించింది. ఫైనల్లో లక్ష్య సేన్ సింగపూర్‌కు చెందిన జియా హెంగ్ జాసన్ తేహ్‌ను 21-6, 21-7 తేడాతో ఓడించి పురుషుల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్నాడు.

**NSD**

-------------------------

**PKM:: JAIRAJ DP-I 01.12.2024**

**REV. PM - BHUBANESWAR**

Prime Minister Narendra Modi is holding discussions over important security-related issues concerning various states and union territories of the country on the final day of all-India Directors General and Inspectors General of Police Conference being held at Bhubaneswar. Discussions are being mainly held on cybercrime, coastal security and combating Maoist insurgency. Union Union Home Minister Amit Shah, Union Home Secretary Gobind Mohan, National Security Advisor Ajit Doval are also present in the Conference.The Conference is focussing on determining a strategic path forward in combating diverse national security-related issues including challenges posed by emerging technologies such as artificial intelligence and drones, counter-terrorism strategies with the top police officials and chiefs of different security agencies. The Prime Minister and other key dignitaries are also discussing various operational and infrastructural-related issues faced by the police. Deliberations on crucial issues like narcotics are expected to take place on the last day of the meet. The conference took stock of Left Wing extremism yesterday.

**PRAKASH DASH/ BHUBANESHWAR/MAIL/1350 HRS.**

**PKM DP-I 01.12.2024**

**DELHI BJP- KEJRIWAL**

Delhi BJP Chief Virendra Sachdeva today hit out at the AAP Convenor Arvind Kejriwal in connection with an extortion case and alleged conversation between arrested AAP MLA Naresh Balyan and gangster Kapil Sangwan alias Nandu. Briefing the media in New Delhi, Mr Sachdeva said